***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-30-3, CPI(M) State Committee Office

Akulavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202

E-mail: cpimap@gmail.com

# 10 వామపక్ష పార్టీలు

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

**తేది : మార్చి 8, 2017**
**విజయవాడ**

## అరెస్టుకు ఖండన

పశ్చిమ గోదావరి జిల్లా తుందుర్రులో కాలుష్య కారకమైన మెగా ఆక్వా ఫుడ్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఆపాలని కోరిన ప్రజలను, నాయకుల అరెస్టును వామపక్షాలు ఖండిస్తున్నాయి.

తుందుర్రులో ఆక్వామెగా ఫుడ్‌పార్క్ నిర్మాణాన్ని గడిచిన మూడు సంవత్సరాలుగా స్థానికంగా ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. తుందుర్రు పరిసర గ్రామాల ప్రజలు తమ ఉపాధి దెబ్బతింటుందని ఆందోళన చేస్తున్నారు. ఈ ఫుడ్‌పార్క్ నిర్మాణం వల్ల పరిసర పొలాల్లో పంటలు దెబ్బతినడంతోపాటు పక్కనే ఉన్న గొంతేరు డ్రెయిన్ కాలుష్యమయమై మత్స్య సంపద దెబ్బతింటుందని ఆందోళన చెందుతున్నారు. మంచినీటి చెరువుల కాలుష్యంతో ప్రజలు రోగాల పాలవుతున్నారు. ఇప్పటికే జిల్లాలో రొయ్యల శుద్ధి కర్మాగారాలు నిర్మించిన ప్రాంతాల్లో పంటలు పాడవడం, త్రాగడానికి, వాడకానికి నీళ్ళు పనికిరాకుండా పోవడంతో ఈ ప్రాంత ప్రజలలో ఆందోళన ఎక్కువైంది. ఈ ఫుడ్ పార్కు నిర్మాణం చేపట్టవద్దని ప్రజలు జిల్లా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్నా ఫలితంలేదు. మరోవైపు ప్రైవేటు ఫ్యాక్టరీ యాజమాన్యం మొండిగా చేపట్టిన నిర్మాణానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న వారిపై నిర్బంధం విధించి వందలాదిమందిని అరెస్టు చేశారు.

గత మూడు రోజులుగా తుందుర్రు పరిసరాలలో 1200 మంది పోలీసులను మోహరించి రహదారులన్నిటా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి 144 సెక్షన్ ప్రకటించి ప్రజలను భయాందోళనలకు గురి చేశారు. నిన్నటి నుండి పోరాట కమిటీ నాయకులను అరెస్టు చేయడానికి దొంగలకోసం గాలించినట్లు ప్రజల ఇళ్లమీద పడి పోలీసులు సోదాలు చేస్తూ భయానక వాతావరణం సృష్టించారు. మహిళలను మగ పోలీసులే దౌర్జన్యంగా అరెస్టులు చేశారు. పోరాట కమిటీ నాయకులు వాసు, సత్యవతి తదితరులతోపాటు వందలాది మందిని అరెస్టు చేశారు. ప్రజల పోరాటానికి మద్దతుగా నిలబడిన సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, వైఎస్సార్‌సిపి నర్సాపురం మాజీ ఎమ్మెల్యే ముదునూరు ప్రసాదరాజు, సిపిఎం నాయకులు జి.గోపాలం తదితరులను అరెస్టు చేశారు. భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను గృహ నిర్బంధం చేశారు. పోలీసుల నిర్బంధాన్ని సైతం లెక్క చేయకుండా నిరసన తెలిపిన ప్రజలను వామపక్షాలు అభినందిస్తున్నాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు ఆ గ్రామాల మహిళలు తమ భూములు, ప్రాణాల కోసం శాంతియుతంగా చేస్తున్న నిరసనపై చంద్రబాబు ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించి మహిళా వ్యతిరేకతను నిరూపించుకున్నది. అరెస్టు చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని, కాలుష్యకారకమైన ఆక్వా ఫుడ్ పార్కును అక్కడి నుండి తరలించాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ అరెస్టులను ఖండించాలని ప్రజాతంత్రవాదులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

| | | | |
|---|---|---|---|
| **(పి.మధు)**<br>సిపిఐ(యం) | **(కె.రామకృష్ణ)**<br>సిపిఐ | **వై.సాంబశివరావు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | |
| **(గుర్రం విజయకుమార్)**<br>సిపిఐ(యంఎల్) | **(యం.వెంకటరెడ్డి)**<br>యంసిపిఐ(యు) | **(బి.బంగార్‌రావ్)**<br>సిపిఐ(యంఎల్)లిబరేషన్ | |
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **(బి.ఎస్. అమర్‌నాథ్)**<br>యస్‌యుసిఐ(సి) | **(పి.వి.సుందరరామరాజు)**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **(జానకి రాములు)**<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |